క్లుప్తంగా

సాయిరాజ్ పరామర్శ



లోకనాథంను పరామర్శిస్తున్న పిరియా సాయిరాజ్

సోంపేట: మండలంలోని బేసిరామచంద్రాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త బుద్దాన లోకనాథం ప్రమాదవశాత్తు పడిపోవడంతో గాయమైంది. ప్రస్తుతం ఆయన విశాఖపట్నంలోని క్యూ1 ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో లోకనాథంను ఆస్పత్రిలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ గురువారం పరామర్శించారు. ఆయనతో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి తోటి కార్మికులు రూ.30 వేల ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. పురపాలక సంఘంలో అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహించిన రాజాహతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికులంతా కలిసి రూ.30 వేల ఆర్థిక సాయం మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ చేతులమీదుగా అతని కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు రమేష్ పట్నాయక్, గంగాధర్ రథో, రమేష్ లిమ్మాయి, మంగళ సత్తు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి



తహసీల్దార్ కల్యాణ చక్రవర్తికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పలాస: విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పలాస తహసీల్దార్ కల్యాణ చక్రవర్తికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రూ.3,500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరారు. అలాగే తల్లికి వందనం పథకం కింద ప్రతీ విద్యార్థికి రూ.15,000లు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘ ప్రతినిధులు విజయ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని పనులపై ఫిర్యాదు



రోడ్డును తవ్వేస్తూ పనులు చేస్తున్న దృశ్యం

టెక్కలి: మేజర్ పంచాయతీ పరిధి శ్రీరామ కాలనీలో గురువారం కొంతమంది వ్యక్తులు ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డును తవ్వుతూ చేపడుతున్న పనులపై స్థానికులు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ఎటువంటి అనుమతులు లేకుండా పంచాయతీ రోడ్డును తవ్వేసి అక్రమంగా సొంత అవసరాల కోసం మంచినీటి కుళాయిను వేస్తున్నారంటూ వెల్లడించారు. అక్కడ పనులు చేస్తున్నవారిని నిలదీస్తే టీడీపీ నాయకులు ఈ పనులు చేయమన్నారని సమాధానం ఇచ్చినట్లు స్థానికులు పేర్కొన్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తక్షణమే అక్రమంగా చేపడుతున్న పనులను ఆపాలని డిమాండ్ చేస్తున్నారు.

భారీ వాహనాలకు అనుమతులు లేవు

ఇచ్ఛాపురం: పట్టణంలోకి భారీ వాహనాల ప్రవేశానికి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మీసాల చిన్నంనాయుడు హెచ్చరించారు. నిబంధనలు పాటించకుండా పట్టణంలోకి ప్రవేశించిన లారీ డ్రైవర్, యజమానికి స్థానిక సర్కిల్ కార్యాలయంలో గురువారం అవగాహన కల్పించారు. మొదటి తప్పిదంగా భావించి లారీని విడిచిపెడుతున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు ఎస్ఐ ముకుందరావు ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కంచిలి: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సోంపేట ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జి ఎస్ఎఫ్‌వో ఎస్.మోహనరావు సూచించారు. మండల కేంద్రం కంచిలి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అంగన్‌వాడీ కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎస్.శివరాంప్రసాద్, ఎల్ఎఫ్ కె.భాస్కరరావు, బి.బాబూరావు పాల్గొన్నారు.

అన్నదాత మేలుకోరి..!



ఫార్మర్ రిజిస్ట్రీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ సిబ్బంది

- ఫార్మర్ రిజిస్ట్రీకి శ్రీకారం
- నకిలీ రైతులు, బినామీ లబ్ధిదారులకు అడ్డుకట్ట
- రైతుసేవ కేంద్రాల్లో ప్రారంభమైన నమోదు

ఇచ్ఛాపురం రూరల్:

సంక్షేమ పథకాలు అర్హులకు అందించి, నకిలీలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీ రైతుకూ 11 అంకెల గల విశిష్ట సంఖ్యను జారీ చేయనున్నాయి. నేరుగా లబ్ధి చేకూర్చేందుకు ఫార్మర్ రిజిస్ట్రీ పేరుతో రైతుల వివరాలను రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేస్తున్నారు. తర్వాత కౌలు రైతులకు కూడా ఈ తరహా నంబర్ జారీ చేయనున్నారు. 11 నెలల కాల పరిమితితో నంబర్ కేటాయిస్తారని అధికారులు చెబుతున్నారు. నియోజకవర్గంలోని 30 ఎకరాల్లో పంట భూములు ఉండగా, 16 వేల ఎకరాల్లో కొబ్బరి, జీడి, మామిడి సాగవుతోంది.

ప్రయోజనాలెన్నో

ఆన్‌లైన్ పోర్టల్‌లో ప్రతీ రైతు వ్యక్తిగత భూ వివరాలు నమోదు చేసి, ఆధార్ సంఖ్య తరహాలో ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తున్నారు. ఈ సంఖ్య ద్వారా అవసరమైన సమయాల్లో అర్హులైన రైతులను అధికారులు గుర్తిస్తారు. వారికి పంటల బీమా, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పరికరాలపై రాయితీలు, పంట నష్టపరిహారం తదితరాలు అందజేస్తారు. సాగునీటి సంఘాల సమస్యలు, పంటల తెగుళ్లు, ఇతర వ్యవసాయ సలహాలను సైతం అధికారుల నుంచి నేరుగా పొందేందుకు అవకాశం ఉంటుంది.

నమోదు ఇలా...



తేలుకుంచిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో రైతులు

ఫార్మర్ రిజిస్ట్రీకి వ్యవసాయ భూమి ఉన్న ప్రతీ రైతు అర్హుడే. రైతు ఆధార్‌కు ఫోన్ నంబర్ అనుసంధానమై ఉండాలి. పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్, ఆధార్‌కు లింక్ అయిన ఫోన్ తీసుకొని రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించాలి. ఈ ఆధారాలతో రైతు వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేస్తారు. నమోదు ప్రక్రియ పూర్తి కాగానే రైతు సెల్‌ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. ఆ నంబర్ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తే ప్రక్రియ పూర్తవుతుంది. అయితే కొందరు రైతుల ఫోన్ నంబర్లు ఆధార్‌తో అనుసంధానం కాకపోవడంతో నమోదు ప్రక్రియకు అంతరాయం ఏర్పడుతోంది. ఇక్కడ పొలాలుండి ఇతర రాష్ట్రాల్లో ఉండే రైతులు తమ ఆధార్‌ను ఫోన్ నంబర్‌కు లింక్ చేయించుకోకపోవడం, నంబర్లు పోగొట్టుకున్న రైతుల నమోదు ప్రక్రియకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అయితే ఒకేసారి అన్ని రైతు సేవా కేంద్రాల్లో విశిష్ట సంఖ్య నమోదు చేస్తుండడంతో సర్వర్లు మొరాయిస్తున్నాయి. ఆన్‌లైన్ ప్రక్రియలో భాగంగా రైతులకు ఓటీపీలు కూడా రావడం లేదు. రైతులు రైతు సేవా కేంద్రాల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఆందోళనగా ఉంది



అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల మంజూరుకు విశిష్ట సంఖ్య మెలిక పెట్టడంతో ఆందోళనగా ఉంది. గతంలో సొంత భూమి ఉన్నవారితో పాటు కౌలు రైతులకు కూడా పథకాలు అందేవి. కూటమి సర్కారు వచ్చినప్పటి నుంచి పథకాలు ఆగిపోయాయి. ఇప్పటికైనా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం మంజూరు చేయాలి. ఖరీఫ్ ముగిసి, రబీ సీజన్ ప్రారంభమైనా ఇప్పటికీ రైతులకు ఎలాంటి పథకాలు అందలేదు.

– దక్కత నూకయ్యరెడ్డి, రైతు సంఘ నాయకుడు, ఇచ్ఛాపురం మండలం

నెలాఖరులోగా విశిష్ట సంఖ్య

ప్రతీ రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని 20 వేలకు పైగా ఉన్న రైతులకు ఈ విశిష్ట సంఖ్య ఇవ్వడం జరుగుతుంది. రైతుల ఆధార్ కార్డు, పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్‌కు లింకైనా ఫోన్ నంబర్‌తో రైతుసేవా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించాలి. ఈ నమోదు క్రమంలో మూడుసార్లు ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఈ నెలాఖరు నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేస్తాం.

– కె.జగన్మోహనరావు, ఏడీఏ, వ్యవసాయశాఖ

దర్యాప్తు వేగవంతం చేయాలి



డీఎస్పీ వెంకట అప్పారావుతో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

పలాస: మండలంలోని చిన్ననీలావతి గ్రామానికి చెందిన పౌరహక్కుల నాయకుడు తెప్పల ఢిల్లీరావు మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని వివిధ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉద్దానం ప్రాంతంలోని 5 పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు కాశీబుగ్గ డీఎస్పీ కార్యాలయానికి గురువారం వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నెల 20వ తేదీన మృతి చెందితే నెలరోజులైనా ఎందుకు దర్యాప్తు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. మృతి వెనుక రియల్ ఎస్టేట్ భూముల లావాదేవీలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. దీనిపై డీఎస్పీ వెంకట అప్పారావు మాట్లాడుతూ.. మృతిపై అన్ని కోణాల నుంచి దర్యాప్తు చేస్తున్నామని, కాశీబుగ్గ సీఐతో పాటు మరో ఇద్దరు ఎస్ఐలను కూడా ప్రత్యేకంగా నియమించామన్నారు. మరి కొద్దిరోజుల్లోనే మృతికి సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేస్తామని వెల్లడించారు. నిందితులు ఎంతటివారైనా వదిలేది లేదన్నారు. డీఎస్పీని కలిసినవారిలో పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పత్తిరి దానేసు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు వంకల మాధవరావు, పీడీఎం నాయకుడు సాలిన వీరాస్వామి, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు ఎం.వినోద్, వైఎస్సార్‌సీపీ నాయకులు రాపాక చిన్నారావు, బత్తిన హేమారావు, నీలావతి సర్పంచ్ పద్మతిరుపతిరావు, మాకన్నపల్లి సర్పంచ్ సైనిదేశయ్య, బొడ్డపాడు సర్పంచ్ తామాడ మదన్, టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు కుత్తుమ లక్ష్మణకుమార్ తదితరులు ఉన్నారు.

పనులు వేగవంతం చేయాలి

టెక్కలి: కోటబొమ్మాళి మండలంలోని 38 గ్రామ పంచాయతీల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడుగుంతల పనులు వేగవంతం చేయాలని ఏపీడీ జి.శైలజ సూచించారు. ఈ మేరకు కోటబొమ్మాళిలో గురువారం క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటికే మంజూరైన ఇంకుడుగుంతల పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, ఉపాధి హామీ ఏపీవో జి.హరిప్రసాద్, ఈసీ టి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు తప్పనిసరి



మాట్లాడుతున్న కమిషనర్ రామారావు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఫుడ్ సేఫ్టీ చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలని కమిషనర్ రామారావు స్పష్టం చేశారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో యజమానులతో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. హోటల్ యజమానులు ఫుడ్ క్వాలిటీ, క్వాంటిటీ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఒకసారి వాడిన వంట నూనెను మరలా వాడవద్దని, స్వచ్ఛమైన పదార్థాలతో ఆహారాన్ని తయారు చేయాలన్నారు. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో రెవెన్యూ అధికారి ప్రభాకర్‌రావు, టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



యువతకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఇచ్ఛాపురం టౌన్: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీఐ మీసాల చిన్నంనాయుడు సూచించారు. మున్సిపాలిటీ రెండోవా ర్డు ఏఎస్‌పేటలోని యువతకు సంకల్పం కార్యక్రమంలో భాగంగా పట్టణ పోలీసులు గురువా రం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అక్రమంగా గంజాయి రవాణా చేసినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ముకుందరావు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ విజయ్‌కుమార్ సూచించారు. మండలంలోని బలరాంపురం గ్రామంలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, రవాణాకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మండల పార్టీ అధ్యక్షుల నియామకం

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గంలోని మండలాలు, మున్సిపాలిటీ అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ప్రకటన విడుదల చేసింది. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి పట్టణ అధ్యక్షుడిగా శిష్టు గోపి, పలాస మండల అధ్యక్షుడిగా దువ్వాడ రాజశేఖర్, మందస మండల అధ్యక్షుడిగా దల్లి జానకిరెడ్డి, వజ్రపుకొత్తూరు మండల అధ్యక్షుడిగా తిర్రి రాజారావును నియమించారు. దీంతో వారిని పలువురు అభినందించారు.

చి'వరి'కి మిగిలేది..!

- పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరగని వైనం
- లక్ష్యం పూర్తవ్వకుండానే నిలిపివేత



సోంపేట: జింకిభద్రలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలు

టెక్కలి: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన పంటను కేవలం అధికారుల రికార్డుల్లోనే లక్ష్యాల మేరకు కొనుగోలు చేసినట్లు చూపుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో రైతులు దళారీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించింది. వాస్తవానికి ధాన్యం కొనుగోలు విషయంలో నెల రోజుల క్రితమే టార్గెట్లు పూర్తి చేసినట్లు అధికారులు రికార్డుల్లో చూపుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం రైతులు వద్ద ఇంకా ధాన్యం నిల్వలు కనిపిస్తున్నాయి. అయితే అధిక సంఖ్యలో రైతులు మిల్లర్లు, దళారీలను ఆశ్రయించి ధాన్యం అమ్మకాలు చేసినట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో మండలాల వారీగా వచ్చిన దిగుబడికి, అధికారుల అంచనాలకు పొంతన లేకుండా పోయింది. గతేడాది సుమారు లక్షకుపైగా మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే, ఈ ఏడాది సాగు విస్తీర్ణతో పాటు దిగుబడి పెరిగినప్పటికీ కొనుగోలు లక్ష్యం మాత్రం వేల టన్నుల్లో వెనకడుగులో ఉంది.

అంతా సిండికేట్..?

సోంపేట: ఈ ఏడాది రైతుల వద్ద నుంచి ప్రభుత్వం ధాన్యం అంతంతమాత్రంగానే కొనుగోలు చేయడంతో అన్నదాతకు అవస్థలు తప్పడం లేదు. మిల్లర్లు, దళారులు సిండికేట్‌గా మారడంతో ధాన్యం కల్లాలు, ఇళ్ల వద్దనే ఉండిపోతున్నాయని ఆరోపిస్తున్నారు. మండలంలో ఇంకా 16 వేల బస్తాల ధాన్యం రైతుల వద్దనుంచి కొనుగోలు చేయాల్సి ఉంది. అత్యధికంగా బారువ, బారువపేట, పలాసపురం, జింకిభద్ర, బేసిరామచంద్రాపురం రైతుసేవా కేంద్రాల్లో సేకరణ కోసం ధాన్యం ఉన్నాయని అధికారులు తెలుపుతున్నారు.

టెక్కలి నియోజకవర్గంలో...					
మండలం	మొత్తం సాగు (ఎకరాల్లో..)	దిగుబడి (మెట్రిక్ టన్నుల్లో..)	కొనుగోలు లక్ష్యం(మెట్రిక్ టన్నుల్లో..)	కొనుగోలు చేసినది (మెట్రిక్ టన్నుల్లో..)	మరలా కొనుగోలుకు నివేదించినది (మెట్రిక్ టన్నుల్లో..)
టెక్కలి	15,063	32,444	19,200	18,900	5000
నందిగాం	19,453	41,922	25,210	25,210	5000
సంతబొమ్మాళి	18,262	43,829	25,600	26,100	5000
కోటబొమ్మాళి	16,106	38,635	23,900	23,900	4500

మర్యాదపూర్వకంగా...

మన్యం జిల్లా పాలకొండలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పాలవలస రాజశేఖరం కుటుంబాన్ని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. దీంతో ఆయనను జిల్లాకు చెందిన పలువురు నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. – సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ధర్మాన కృష్ణదాస్, పేరాడ తిలక్‌లు



కంచిలి: మాజీ సీఎం జగన్‌తో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్



కంచిలి: మాజీ సీఎం జగన్‌తో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి



కంచిలి: మాజీ సీఎం జగన్‌ను కలిసిన ఉలాల భారతిదివ్య



కవిటి: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి తదితరులు



ఇచ్ఛాపురం: మాజీ సీఎం జగన్‌తో క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్

అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

కంచిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం నియోజకవర్గానికి సంబంధించి వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.

విభాగం	అధ్యక్షుడు
యువజన విభాగం	నర్తు ప్రేమ్‌కుమార్
మహిళా విభాగం	లాభాల స్వర్ణమణి
రైతు విభాగం	నీలపు చంద్రయ్య
బీసీ సెల్	పొడుగు కామేష్
ఎస్సీ సెల్	సునీల్ రథో
ఎస్టీ సెల్	రుషి భుయ్యా
మైనార్టీ సెల్	షహిదా సుల్తానా
క్రిస్టియన్ మైనార్టీ సెల్	ప్రదీప్ శ్యామ్యూల్
స్టూడెంట్ విభాగం	కర్రి దీనబంధు
పంచాయతీరాజ్ విభాగం	పలికల జయరాం
మున్సిపల్ విభాగం	కాళ్ల సత్యం
ఆర్టీఐ విభాగం	బదకల మోహనదాస్
వాలంటీర్ల విభాగం	బతకల సతీష్
గ్రీవెన్స్ సెల్	గుజ్జు తారకేష్ రెడ్డి
వాణిజ్య విభాగం	తిప్పన నాగరాజు
వీవర్స్ విభాగం	బత్తిన శంకరరావు
వైఎస్సార్ టీయూసీ	కోళ్ల నారాయణ
అంగన్‌వాడీ విభాగం	సనపల రోజారాణి
లీగల్ సెల్	పిన్నింటి జయరావు
కల్చరల్ విభాగం	తిప్పన ధనుంజయరెడ్డి
సోషల్ మీడియా	బెందాళం ఢిల్లిబాబు
ఐటీ విభాగం	బెందాళం శోభన్‌బాబు
దివ్యాంగుల విభాగం	తెప్పల తిరుపతిరాజు
డాక్టర్స్ విభాగం	సదాశివుని తేజేశ్వరరావు
పబ్లిసిటీ వింగ్	అమర లోకనాథం
బూత్ కమిటీ	ఎన్ని అశోక్
ఇంటలెక్చువల్ ఫోరం	నాగభూషణం

మున్సిపల్ కార్మికుల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

కాశీబుగ్గ: స్థానిక మంకినమ్మ గుడి ఆవరణలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్మికుల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.బలరాం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి మాట్లాడుతూ.. ఆప్కాస్ రద్దుచేసి మున్సిపల్ కార్మికులను మళ్లీ కాంట్రాక్టర్ల కబంధ హస్తాలకు అప్పగించే కుట్రను ప్రభుత్వం చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు కార్మికులను పర్మినెంట్ చేయాలనే పోరుకు అందరూ సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం, పోస్ట్ కార్డు ఉద్యమం, నల్ల బ్యాడ్జీల నిరసన, ధర్నా వంటి ఆందోళనలు దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. నిరసనల అనంతరం సమస్యలు పరిష్కారం కాకపోతే చలో అసెంబ్లీకి సిద్ధం కావాలని కోరారు. రేపటి నుంచి నిరసనలు ప్రారంభమవుతాయని వివరించారు. సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు సీహెచ్ మురగన్, యూనియన్ నాయకులు కె.వెంకటి, బి.కుర్మారావు, ఎస్.రమేష్, బాలకృష్ణ, ఎస్.శంకర్, తిరుపతి, భాస్కర్, గులాబీ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



కార్యకర్తలను అభినందిస్తున్న ప్రత్యేక అధికారి చంద్రశేఖర్

కాశీబుగ్గ: శిక్షణ కార్యక్రమాలను అంగన్‌వాడీ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని పలాస మండల ప్రత్యేక అధికారి డాక్టర్ చంద్రశేఖరరావు సూచించారు. కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు కాశీబుగ్గ ఉన్నత పాఠశాలలో ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు చిన్నారుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. పిల్లల్లో ఆరోగ్యం, విద్య, వికాసం పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో పార్వతి, ఎంఈవోలు శ్రీనివాసరావు, సత్యం, ఆర్పీ సంతోష్ కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు గంగమ్మ, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్షుడిగా రవికుమార్

టెక్కలి: శిష్టకరణం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడిగా టెక్కలికి చెందిన సదాశివుని రవికుమార్ నియామకమయ్యాడు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. శిష్టకరణం సామాజికవర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడానికి ఏర్పడిన ఈ ఫౌండేషన్‌కు జిల్లా అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వడం ఎంతో బాధ్యతగా భావిస్తున్నా అన్నారు.